
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 225 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.12.03.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## డిసెంబరు 9న సీఎంతో గృహప్రవేశాలు

ఖమ్మం:అమృత్ తెలంగాణ: డిసెంబర్ 9న సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా వెలుగుమట్ల భూదాన్ భూముల లబ్ధిదారులు సామూహిక గృహప్రవేశం జరుపుకునేలా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతుందని ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతామన్నారు. దళారులకు చెక్ పెడుతూ అర్హులకు అండగా నిలవటమే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. వెలుగుమట్ల భూ నిర్వాసితులు 311 మందికి ఇండ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ సందర్భంగా బుధవారం ఖమ్మం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రులు మాట్లాడారు. పేదలకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో పనిచేస్తున్న ప్రభుత్వంపై కొంత మంది కావాలని బురద చల్లుతున్నారని చెప్పారు. పేదల నిస్సహాయతను ఆసరాగా తీసుకొని సమాంతర వ్యవస్థను నడిపేందుకు కొందరు ప్రయత్నించారని ఆరోపించారు. ఇకమీదట వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పట్టాలు పొందిన పేదలు ఆత్మగౌరవంతో.. భయభ్రాంతులకు గురికాకుండా జీవించవచ్చని తెలిపారు. 412 మంది నిరుపేద కుటుంబాలకు ఒకేసారి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. గురువారమే ఇండ్ల నిర్మాణం చేపట్టాలని లబ్ధిదారులకు సూచించారు. అందుకు కావలసిన నీటి వసతిని కల్పిస్తామన్నారు.

పేదల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి

ప్రభుత్వం అందించిన పట్టాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం భూమి పూజ కార్యక్రమం గురువారం జరుపుకోవాలని మంత్రులు సూచించారు. డిసెంబర్ 9న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఇతర మౌళిక వసతులు పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించుకోవాలన్నారు. పేదల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందన్నారు. పదేండ్ల పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట మోసం చేసిన బీఆర్ఎస్ ప్రశ్నించడం హాస్యాస్పదమని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే అర్హతను ప్రధాన ప్రతిపక్షం కోల్పోయిందని తెలిపారు. పార్టీ తమను డబ్బులు వసూలు చేసిన ప్రతి ఒక్కరికీ కఠిన శిక్ష పడేలా చూస్తామన్నారు.

భూదాన్ భూమిలో మౌలిక వసతులు కల్పన

వెలుగు మట్ల భూదాన్ భూముల్లో పేదలకు పంచగా మిగిలిన భూమిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్, ఫంక్షన్ హాల్, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి, కరెంటు, రోడ్లు, నీటి వసతి, తదితర మౌలిక సదుపాయాలు కల్పించి మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.మాట నిలుపుకున్నాం.. మార్చి 1న 15 రోజుల్లో అర్హులకు పట్టాలు పంపిణీ చేస్తామని మాట ఇచ్చామని.. నాలుగు రోజులు ముందుగానే దాన్ని నిలుపుకున్నామని మంత్రులు తెలిపారు. ఎటువంటి భేషజాలకు పోకుండా పట్టాల పంపిణీ చేశామన్నారు. 2023 జులైలో నాటి ప్రభుత్వం ఇండ్ల కూల్చివేతలకు పాల్పడింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.

గత ఎనిమిదేండ్లుగా పేదలు ఇబ్బందులు పడిన మాట వాస్తవమని, ఆ సమస్యలకు నేడు పరిష్కారం లభిస్తుందని, అర్హులైన బాధితులు ఎవరైనా ఇంకా మిగిలి ఉంటే వారికి కూడా తమ ప్రభుత్వం తప్పని సరిగా ఇండ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. పేదలను మోసం చేసిన దళారులపై చర్యలు తీసుకోవాలని మంత్రులు పోలీస్ కమిషనర్‌ను ఆదేశించారు. తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు పేరిట ఇచ్చిన పత్రాలు బోగస్ అని, సీసీఎల్‌ఏ ఆ భూములు స్వాధీనం



చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. లాఠీచార్జి లేకుండా అక్రమ నిర్మాణాలు కూల్చివేసి దగాకోరులను తరిమివేశామని తెలిపారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. ప్రత్యేక కేసు కింద పరిగణించి ఇంటి నిర్మాణానికి మంజూరు చేసే నిధులు పెంచాలని విజ్ఞప్తి చేశారు.

ఎనిమిదేండ్ల తర్వాత నిర్భయంగా : లబ్ధిదారులు

ఎనిమిదేండ్లుగా భూదాన్ భూముల్లో ఉంటున్నా రోడ్లు, కరెంట్, తాగునీరు వంటి మౌలిక వసతులు లేక చాలా ఇబ్బందులు పడ్డామని, నేడు అన్ని వసతులతో కూడిన లే అవుట్‌లో తమకు ఇంటి స్థలాలు కేటాయించటం హర్షనీయమని లబ్ధిదారులు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేయడం సంతోషంగా ఉందని, నిరుపేదలైన తమను అర్హులుగా ఎంపిక చేసి పట్టాలు పంపిణీ చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఇకమీదట తమ ఇండ్లలో తాము నిర్భయంగా జీవిస్తామన్నారు. కొందరు పార్టీ ఫండ్, విద్యుత్ పోల్స్, భూమి రెగ్యులరైజ్ కోసమని తమ దగ్గర నుంచి డబ్బులు వసూలు చేశారని, ప్రజలను మోసం చేస్తున్న వారికి శిక్ష పడే విధంగా చూడాలని మంత్రులను కోరారు.ఎప్పటినుంచో ఉంటున్న వారిలో కొందరికీ పట్టాలు రాలేదని, కొద్దిరోజులుగా ఉంటున్న వారికి పట్టాలిచ్చారని ఒకరిద్దరు లబ్ధిదారులు మంత్రుల దృష్టికి తీసుకొచ్చారు.

## తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ మరియు తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ శ్రీ అన్వేష్ రెడ్డి అధ్యక్షతన భారత్-- అమెరికా ఒప్పందం మరియు తెలంగాణ వ్యవసాయ రంగానికి జరుగుతున్న నష్టం అంశాలపై గాంధీ భవన్ లో సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



సమావేశంలో హాజరైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ మరియు తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ శ్రీ అన్వేష్ రెడ్డి అధ్యక్షతన భారత్-- అమెరికా ఒప్పందం మరియు తెలంగాణ వ్యవసాయ రంగానికి జరుగుతున్న నష్టం అంశాలపై గాంధీ భవన్ లో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు టి పి సి సి ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి దనసరి సీతక్క పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొని కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న రైతు వ్యతిరేక విధానాలతో రైతాంగము పడుతున్న సమస్యలను వివరించారు. పీడీపీఎస్(ప్రైజ్ డెఫిసిటీ పేమెంట్ సిస్టం) అమలుకు పైలెట్ ప్రాజెక్టుగా ఆదిలాబాద్ మార్కెట్ ను ఎంచుకున్నారని, పత్తిని ఎక్కడైనా అమ్ముకోవచ్చని ధరలో వ్యత్యాసాన్ని ప్రభుత్వమే భర్తీ చేస్తుందని చెప్పారు. బియ్యం అమెరికాతో పాటు అరబ్ దేశాలకు ఎగుమతి చేస్తామని, మిగతా ఉత్పత్తులు ఎక్కువ భాగం అమెరికాకే ఎగుమతి చేయడంతో తాజాగా పన్నుల పెంపుతో తీవ్ర నష్టం వాటిల్లుతోందని అన్నారు.దేశవ్యాప్తంగా విత్తన వ్యాపార రంగంలో భారతీయ బీజ్ సహకారి సమితి లిమిటెడ్ పేరుతో కొత్తగా ప్రవేశిస్తున్న నేపథ్యంలో, దాని వల్ల కలిగే లాభ--నష్టాలపై , కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలన్న డిమాండ్, ఇటీవల జరిగిన భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం ప్రభావం, అలాగే కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్షులు మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దానం, కడియంకు ఊరట

హైదరాబాద్ : ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సంచలన తీర్పునిచ్చారు. ఈ ఇద్దరు ఎమ్మెల్యేలపై వేసిన అనర్హత పిటిషన్లను ఆయన బుధవారం కొట్టివేశారు. వీరు పార్టీ మారినట్టు ఆధారాల్లేవన్నారు. ఎమ్మెల్యేలు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా వారిద్దరూ బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నట్టు స్పీకర్ ప్రకటించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున దానం నాగేందర్, కడియం శ్రీహరి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఆ తర్వాత వారు కాంగ్రెస్‌లో చేరినట్టు ఆరోపణలు వచ్చాయి. పార్టీ ఫిరాయింపుల చట్టానికి వ్యతిరేకంగా వీరు వ్యవహరిస్తున్నారనీ, వీరి శాసనసభ సభ్యత్వంపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్, బీజేపీ స్పీకర్‌కు ఫిర్యాదు చేశాయి. ఈ పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పలుదఫాలుగా విచారణ చేపట్టారు. బుధవారం తుది తీర్పునిచ్చారు.

ఈ విచారణలో తాము ఇప్పటికీ బీఆర్ఎస్‌లోనే ఉన్నామనీ, పార్టీ మారలేదని దానం నాగేందర్, కడియం శ్రీహరి స్పష్టం చేశారు. దానం, కడియం వాంగ్మూలాలను పరిగణనలోకి తీసుకున్న స్పీకర్ వీరిద్దరినీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే గుర్తిస్తున్నట్టు ప్రకటిస్తూ అనర్హత వేటు పిటిషన్లను కొట్టేశారు. దీంతో వారిద్దరికీ ఊరట కలిగింది. ఇదిలా ఉండగా గురువారం సుప్రీంకోర్టులో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై విచారణ జరగనుంది. ఇప్పటికే పలుమార్లు విచారించిన అత్యున్నత న్యాయస్థానం.. కేసు మళ్లీ విచారణకు వచ్చేలోగా స్పీకర్ తన నిర్ణయం ప్రకటించాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఆయన తీర్పు వెలువరించారు. దీంతో ఇప్పటివరకు పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్‌చీట్ ఇచ్చినట్టయింది.

పోరాటం ఆపను: దానం నాగేందర్

స్పీకర్ తనపై అనర్హత వేటు వేసినా పోరాటం ఆపబోనని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పష్టం చేశారు. ఎంపీగా పోటీ చేయడం తన వ్యక్తిగత విషయమని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అభివద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి పనిచేస్తున్నానని గుర్తు చేశారు. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఏరోజు పనిచేయలేదని స్పష్టం చేశారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి....





నిర్మల్ జిల్లా సారంగాపూర్ మార్చ్ 11 అమృత్ తెలంగాణ సారంగాపూర్ మండలం లో రూ. 4.33 కోట్ల తో బోరిగాం, ధని, మలక్ చించోలి, వంజర్, ప్యారమూర్, వైకుంఠపూర్, కంకేట గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి. సారంగాపూర్ మండలం బోరిగాం గ్రామంలో రూ.20 లక్షలతో రెండు S.H.G (VO) భవనాల నిర్మాణానికి, రూ. 20 లక్షలతో రెండు వర్కింగ్ షెడ్ ల నిర్మాణానికి, రూ.12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణానికి, రూ. 9 లక్షలతో MPUPS స్కూల్ కాంపౌండ్ నిర్మాణానికి, రూ. 20 లక్షలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. :- గొడిసెర గ్రామంలో రూ.10 లక్షలతో S.H.G (VO) భవన నిర్మాణానికి, రూ. 10 లక్షలతో వర్కింగ్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ధని గ్రామంలో రూ.20 లక్షలతో రెండు S.H.G (VO) భవనాల నిర్మాణానికి, రూ. 20 లక్షలతో రెండు వర్కింగ్ షెడ్ ల నిర్మాణానికి, రూ.12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మలక్ చించోలి గ్రామంలో రూ.10 లక్షలతో S.H.G (VO) భవన నిర్మాణానికి, రూ. 10 లక్షలతో వర్కింగ్ షెడ్ నిర్మాణానికి, రూ.24 లక్షలతో 2(రెండు) అంగన్వాడీ భవనాల నిర్మాణాలకు, శంకుస్థాపన చేశారు. “వంజర్” గ్రామంలో రూ.10 లక్షలతో S.H.G (VO) భవన నిర్మాణానికి, రూ. 10 లక్షలతో వర్కింగ్ షెడ్ నిర్మాణానికి రూ. 20 లక్షలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ.12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణానికి మరియు ప్యారమూర్” గ్రామంలోలి రూ.10 లక్షలతో S.H.G (VO) భవన నిర్మాణానికి, రూ. 10 లక్షలతో వర్కింగ్ షెడ్ నిర్మాణానికి రూ. 20 లక్షలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ.12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణానికి, రూ. 35 లక్షలతో వీరాూ స్కూల్ కాంపౌండ్ నిర్మాణానికి మరియు “వైకుంఠపూర్” గ్రామంలోలి రూ.10 లక్షలతో S.H.G (VO) భవన నిర్మాణానికి, రూ. 10 లక్షలతో వర్కింగ్ షెడ్ నిర్మాణానికి,

రూ.12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణానికి, రూ. 10 లక్షలతో వీరాూ స్కూల్ కాంపౌండ్ నిర్మాణానికి,రూ. 2 లక్షలతో వీఖూూ స్కూల్ కాంపౌండ్ నిర్మాణానికి, కంకెట గ్రామంలో రూ.10 లక్షలతో S.H.G (VO) భవన నిర్మాణానికి, రూ. 10 లక్షలతో వర్కింగ్ షెడ్ నిర్మాణానికి, రూ.24 లక్షలతో 2(రెండు) అంగన్వాడీ భవనాల నిర్మాణాలకు, రూ. 10 లక్షలతో MPPS స్కూల్ కాంపౌండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## రాష్ట్రాభివృద్ధికి కలిసి పనిచేద్దాం

హైదరాబాద్ : తెలంగాణాను సుసంపన్నమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసి పని చేద్దామని నూతన గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లా అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని లోక్‌భవన్‌లో గవర్నర్‌గా శుక్లా బాధ్యతలు చేపట్టారు. ఆయనతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్‌సింగ్ ప్రమాణం చేయించారు. అనంతరం గవర్నర్ రాష్ట్ర ప్రజలకు సందేశం ఇచ్చారు. ”రాష్ట్ర ప్రజలకు సేవ చేయడం గర్వంగా, అదృష్టంగా భావిస్తున్నాను. తెలంగాణ అంటే సాంస్కృతిక సంపద, గొప్ప సాంప్రదాయాలు, అసాధారణ పురోగతికి నిదర్శనం.హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా పని చేసిన అనుభవం రాష్ట్రానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నా. తెలంగాణ ప్రాంతం ఆశలు, ఆవిష్కరణలు, సహనశక్తికి చిహ్నంగా



నిలుస్తుంది. ప్రజల అంకురిత దీక్ష, రాష్ట్రంలోని సమృద్ధ వనరులు, వ్యూహాత్మక దృష్టి, సమగ్ర అభివృద్ధికి, స్థిరమైన ప్రగతికి బలమైన ప్రాతిపదికను అందిస్తాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఉన్న తెలంగాణా ప్రభుత్వానికి, క్యాబినెట్ సభ్యులకు నా హృదయపూర్వక అభినందనలు. మనమందరం కలిసి తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ లక్ష్యాలను గౌరవిస్తూ ముందుకు సాగుదామని విశ్వసిస్తున్నా” అని గవర్నర్ తన సందేశంలో పేర్కొన్నారు.

హాజరైన ప్రముఖులు

గవర్నర్‌గా శివ్‌ప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

# దేశాభివృద్ధికి జనగణనే దిక్సూచి ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మాటే



ఐటిడిఏ పిఓ యువరాజ్ మర్మటే



హాజరైన అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : దేశాభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు పకడ్బందీగా జరిగే జనగణనే దిక్సూచిగా ఉంటుందని ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (పీఓ) యువరాజ్ మర్మాటే అన్నారు. బుధవారం ఆదిలాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన "భారత జనగణన--2027" కు సంబంధించిన జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారుల మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎస్. రాజేశ్వర్‌తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా పి ఓ మాట్లాడుతూ, జనగణన నుండి జనకల్యాణం అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. క్షేత్రస్థాయిలో సేకరించే సమాచారం భవిష్యత్తు సంక్షేమ పథకాలకు ఆధారమవుతుందని, అందువల్ల ఎక్కడా పొరపాట్లు లేకుండా గణన చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా మారుమూల గిరిజన తండాల్లో ఏ ఒక్క ఇల్లు కూడా మిగలకుండా గణన నిర్వహించాలన్నారు.

అదనపు కలెక్టర్ రాజేశ్వర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొట్టమొదటి జనగణన ఇదని తెలిపారు. దేశంలో ఇది 16వ జనగణనగా నిర్వహించబడుతుందని చెప్పారు. ఈ ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని వెల్లడించారు. మొదటి దశలో భాగంగా హౌస్ లిస్టింగ్ ప్రక్రియ మే 11, 2026 నుంచి జూన్ 9, 2026 వరకు జరుగుతుందని తెలిపారు. ఇందులో ఇంటి నిర్మాణం, వసతులు, కుటుంబ యజమాని వివరాలు తదితరంగా 33 అంశాలపై సమాచారం సేకరిస్తారని చెప్పారు. రెండో దశగా జనాభా గణన ఫిబ్రవరి 2027లో నిర్వహించి, మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారని వివరించారు. దేశంలో తొలిసారిగా ఈసారి జనగణనను పూర్తిస్థాయిలో డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్ ద్వారా గణన చేపట్టడంతో పాటు, ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే సౌకర్యం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. గణన ప్రారంభానికి 15 రోజుల ముందే ప్రత్యేక పోర్టల్ అందుబాటులోకి రానుంది. ఈ శిక్షణా కార్యక్రమంలో హైదరాబాద్ జనాభా గణన విభాగం గణాంక అధికారులు ఆదెపు వినయ్, వై. జంగయ్యలు అధికారులకు శిక్షణ ఇచ్చారు. ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలు, వార్డులను గణన బ్లాకులుగా ఎలా విభజించాలనే అంశాలపై అవగాహన కల్పించారు. మార్చి 13 వరకు ఈ శిక్షణ కొనసాగనుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రవీందర్ రాథోడ్, డీపీఓ రమేష్, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అదిలాబాద్ లో ఆవిష్కర్తలకు అండగా మార్చి 14న 'ఇన్నోవేషన్ పంచాయత్' కార్యక్రమం చేయనున్న తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ (TGIC)!




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : తెలంగాణ -- మార్చి 11, 2026 -- రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలు, అంకురాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్న తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ (TGIC), విజయవంతమైన 'ఇన్నోవేషన్ పంచాయత్' కార్యక్రమాన్ని ఇప్పుడు ఆదిలాబాద్ ప్రాంతానికి విస్తరిస్తోంది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు మరియు వ్యవస్థాపకులను ఉద్దేశించిన ఈ కార్యక్రమం ఉ.10గంటలకు మార్చి 14, 2026 శనివారం నాడు అదిలాబాద్ కలక్టర్ ఆఫీసులోని కాన్ఫిరెన్సు హాల్లో జరగనుంది. అదిలాబాద్ మరియు అసిఫాబాద్ జిల్లాల నుండి ఆవిష్కర్తలను, వ్యవస్థాపకులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం.

'ఇన్నోవేషన్ పంచాయత్' కార్యక్రమం ఆవిష్కర్తలకు, వారికి అవసరమైన తోడ్పాటుకు మధ్య ఉన్న భౌగోళిక దూరాన్ని తగ్గించడానికి రూపొందించిన ఒక ప్రత్యేకమైన వేదిక. తమ ఆలోచన, ఆవిష్కరణ లేదా పారిశ్రామిక ప్రయాణం గురించి సందేహాలు ఉన్న ఏ వ్యక్తికైనా, రాష్ట్రంలోని వ్యవస్థాపక నిపుణుల నుండి వ్యక్తిగత, మార్గదర్శకత్వం మరియు సలహాలు పొందేందుకు ఇది ఒక గొప్ప అవకాశం.

రాష్ట్ర రాజధాని వెలుపల ఉన్న వ్యవస్థాపకులు, ఆవిష్కర్తలకు వనరులు సమానంగా అందుబాటులో ఉండేలా, తక్షణ మరియు స్పష్టమైన సహాయాన్ని అందించడానికి ఈ కార్యక్రమాన్ని తీర్చిదిద్దాము. ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు, నిపుణులతో నేరుగా చర్చించవచ్చు. వ్యాపారం లేదా సాంకేతిక సవాళ్లను అక్కడికక్కడే (on-the-spot) పరిష్కరించడానికి మార్గదర్శకత్వం, ఆలోచన ధ్రువీకరణ (idea validation), నమూనా అభివృద్ధి (prototype development), వ్యాపారాన్ని విస్తరించే (scaling) ప్రక్రియపై సలహాలు, మరియు ప్రభుత్వ కార్యక్రమాలు, ఇంక్యుబేషన్ సహాయాన్ని నేరుగా పొందడానికి కనెక్షన్‌లను సులభతరం చేసే అవకాశం ఉంటుంది.

అంకురాలకు మద్దతుగా, సమ్మిళిత వాతావరణాన్ని నిర్మించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను ఈ కార్యక్రమం బలపరుస్తుంది. కాబట్టి, ఈ జిల్లాల నుండి వచ్చిన ఆవిష్కర్తలు, ఔత్సాహిక వ్యవస్థాపకులు ఈ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొనాలని కోరుతున్నాము. కార్యక్రమంలో పాల్గొనే ఆసక్తి ఉన్న వారు, ఈ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి దరఖాస్తు చేసుకోండి.

తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ గురించి

తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ప్రభుత్వంలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ ఉ కమ్యూనికేషన్స్ విభాగం ద్వారా స్థాపించబడిన ఒక చొరవ. స్టేట్ ఇన్నోవేషన్ పాలసీ కింద 2017లో రూపొందించబడిన తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ రాష్ట్రంలో ఆవిష్కరణలను ప్రోత్సహించి, వాటిని పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలలో కీలక పాత్రధారులుగా ఆవిష్కర్తలు, స్టార్టప్‌లు, వ్యవస్థాపకులు మరియు ఆవిష్కరణ ఉత్ప్రేరకాలుగా ప్రాధాన్యతనిచ్చే సమగ్ర విధానంతో విభిన్నమైన ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థకు మద్దతునిస్తుంది.

# తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్ లో ఇఫ్తార్ వేడుకలు

## పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణకు, త్యాగానికి, సోదరభావానికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు.



కలెక్టర్ ను సన్మానిస్తున్న మైనార్టీ నాయకులు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ బుధవారం స్థానిక మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్ (చాందా బాయ్స్-1, బాయ్స్-2) లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై విందు ను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణకు, త్యాగానికి, సోదరభావానికి ప్రతీక అన్నారు. మైనారిటీ పాఠశాలల్లో విద్యార్థుల కోసం ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పిస్తోందని, ముఖ్యంగా రంజాన్ నెలలో ముస్లిం ఉద్యోగులకు, విద్యార్థులకు ప్రత్యేక వెసులుబాట్లు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 29 మంది విద్యార్థులు ఖురాన్ పఠనం చేయడంపై కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని మంచి పౌరులుగా ఎదగాలని, త్వరలో జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలోని కిచెన్, స్టోర్ గదిని పరిశీలించి, రిజిస్టర్ల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అబ్దుల్ కలీమ్, పాఠశాల ప్రిన్సిపాల్స్ ఆసిఫ్, నితీష్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

## కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ల సన్మాన కార్యక్రమం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ కౌన్సిలర్లను సన్మానిస్తున్న నిర్మల్ డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్



సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు నూతన కౌన్సిలర్లు



మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తిని ఘనంగా సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నిర్మల్ జిల్లా మార్చ్ 11 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలో హోటల్ మారుతి లో కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు సన్మానం చేశారు. డిసిసి అధ్యక్షుడు బొజ్జు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఆదేశాల అనుసారం మండల స్థాయి జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేయవలసి ఉందని, పార్టీ కోసం శ్రమించి పని చేసే వారిని కమిటీలలో అవకాశం ఇచ్చి కాంగ్రెస్ పార్టీని బూతు లెవల్ స్థాయి నుండి పై స్థాయి వరకు బలోపేతం చేయడానికి కృషి చేద్దాం, దీనికి ప్రతి ఒక్క కార్యకర్త సహకారం అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ చంద్రశేఖర్ గౌడ్, నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి శ్రీహరి రావు, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్, అప్పల గణేష్ చక్రవర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమన్ అలీ , ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, అవేజ్ ,ఎంబిడి రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# వాసవిలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు

## భావోద్యానికి గురై తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్న విద్యార్థులు
## చదువుతో ఉన్నత శిఖరాలను చేరుకోవాలి ముఖ్య అతిథిగా పాల్గొని
## మాట్లాడిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అదిలాబాద్ అధికారి ముత్యం రెడ్డి.......




పదవ తరగతి విద్యార్థులతో అసిస్టెంట్ కమిషనర్ ముత్యం రెడ్డి పాఠశాల యజమాన్యం



పదవ తరగతి విద్యార్థులకు వీడుకోలు పలుకుతున్న దృశ్యం



నిర్మల్ జిల్లా మార్చ్ 11 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలోని వాసవి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల నృత్యాలు, పాంటలతో వాసవి ప్రాంగణమంత మారు మ్రోగింది. తదనాంతరం విద్యార్థులు తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఉపాధ్యాయుల స్ఫూర్తిదాయకమైన ఉపన్యాసాలను విని ఉత్తజితులయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ అదిలాబాద్, ముత్యంరెడ్డి, హాజరయ్యి విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతు భవిష్యత్ ఉన్నతంగా ఉండాలంటే విభిన్న ఆలోచన ధోరణి కల్గియుండాలని సృజనాత్మక వైఖరి ఏర్పరుచుకొని విజయాన్ని కాంక్షించాలన్నారు ఆటుపిమ్మట విద్యార్థులు IIT మద్రాస్ స్కూల్ కనెక్ట్ ప్రోగ్రాంలో భాగంగా ఆన్లైన్ కోర్సు చేశారు. ఇంట్రడక్షన్ టూ AI పైన ఆన్లైన్ కోర్సు చేశారు. వీరందరికి సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి విద్యాసంస్థల సెక్రటరీ .జగదీష్ రెడ్డి, కరాస్పాండెంట్. పోతారెడ్డి, అడ్వయిజర్ . మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ . రాజ్ కుమార్ గారు, శ్రీనివాస్ శెట్టిగారు, శైల జాయ్ సన్ గారు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.

# ప్రజా ప్రతినిధుల శిక్షణ కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





ప్రజా ప్రతినిధుల శిక్షణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా మార్చు 11అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లాకేంద్రంలో"ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంపై రేపు, ప్రజా ప్రతినిధులకు ఏర్పాటు చేయనున్న అవగాహన కార్యక్రమానికి సంబంధించి తగిన ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. ప్రత్యేక ప్రణాళిక పై పట్టణంలోని తిరుమల గార్డెన్స్ లో రేపు సర్పంచ్ లకు, మున్సిపల్ కౌన్సిలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలవారీగా కౌన్సిలర్లకు, మండలాల వారీగా సర్పంచ్ లకు సీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమాన్ని నిర్ణీత సమయానికి ప్రారంభించి, సాఫీగా కొనసాగించాలన్నారు. సరైన లైటింగ్, సౌండ్ సిస్టం, ఎల్ఈడి తెరలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశానికి హాజరైన వారికి ఎప్పటికప్పుడు త్రాగునీరు అందిస్తూ ఉండాలని పేర్కొన్నారు. మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండాలన్నారు. వాహనాలకు తగిన పార్కింగ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. భోజనశాలను పరిశీలించారు. సమావేశానికి హాజరయ్యే వారికి, మంచి ఆహారం ఏర్పాటు చేయాలని తెలిపారు. ఏర్పాట్ల పరిశీలనలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, డిపిఓ శ్రీనివాస్, హార్టికల్చర్ అధికారి రమణ, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# అచ్చంపేట పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

అచ్చంపేటఅమృత్ తెలంగాణ: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యక్రమం) కింద బుధవారం అచ్చంపేట పట్టణంలోని వలపట్ల కాలనీ 13వ వార్డులో పారిశుధ్య కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్ లాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని పట్టణ ప్రాంతాల్లో మరింత పరిశుభ్రంగా, సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. అదనపు కలెక్టర్ చేసిన సూచనలు వలపట్ల ప్రాంతంలోని పరిశుభ్రత, చెత్త నిర్వహణ, కసరత్తులు, ఇతర పారిశుద్ధ్య చర్యల్లో ముందడుగు వేయడానికి మార్గదర్శకంగా ఉంటాయని గుర్తించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గర్లపాటి శ్రీనివాసులు, కమిషనర్ మురళి ఉన్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

కుభీర్ : అమృత్ తెలంగాణ: విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యత తో కూడిన భోజనాన్ని అందించేలా చూడాలని మండల విద్యాధికారి సూచించారు. సోమవారం మండలంలోని రంజిని,రంజిని తండా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యత తో కూడిన భోజనాన్ని అందించేలా చూడలన్నారు. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించేలా చూడలన్నారు.అదే విదంగా పాఠశాల తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం పాఠశాలలో పలు రికార్డులను , విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు తదితరులున్నారు.

# "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని బాధ్యతగా కొనసాగించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



పాఠశాల విద్యార్థులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



కలుపు తీస్తున్న కలెక్టర్



నర్సరీని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్



ప్రజలతో కలెక్టర్

నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మార్చ్ 11 అమృత్ తెలంగాణ లక్ష్మణచందా మండలంలో పొట్టపల్లిలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని బాధ్యతగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు బుధవారం జిల్లా కలెక్టర్ లక్ష్మచెందా అభిలాష అభినవ్, లక్ష్మణచందా మండలం పొట్టపల్లి (కె) గ్రామంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. స్థానికులతో కలిసి చీపురుతో పరిసరాలు శుభ్రం చేశారు. కొడవలితో పిచ్చి మొక్కలను తొలగించారు. ప్రతిరోజు బాధ్యతగా ప్రజలంతా తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం గ్రామస్తులతో కలెక్టర్ మాట్లాడుతూ, 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాలలో గ్రామస్తులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల వ్యాధులు రాకుండా ఉంటాయని తెలిపారు. అర్హత ఉన్న మహిళలందరూ మహిళా సంఘాల్లో చేరి, తద్వారా లభించే రుణాల వల్ల ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా, గ్రామస్తులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్న మహిళా సంఘాల సభ్యులకు వివిధ వస్తువుల తయారీలో శిక్షణను ఇప్పించి, మార్కెటింగ్ చేసుకునే విధంగా ప్రోత్సహిస్తామని అన్నారు. గ్రామస్తులు ఎవరూ కూడా తమ పిల్లలకు నిర్ణీత వయసు దాటనిదే వివాహాలు చేయరాదని సూచించారు. ఆ తర్వాత, నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. ప్రతిరోజు సమయం ప్రకారం మొక్కలకు నీటిని అందిస్తూ, మొక్కలను సరిగ్గా పెంచాలని పేర్కొన్నారు. మొక్కల పెంపకం కు సంబంధించి రిజిస్టర్ పరిశీలించారు. సమీపంలోనే గల మండల ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి, రోజు పాఠశాలకు రావాలని చెప్పారు. బోర్డుపై రాసిన అక్షరాలను వారితో చదివిపించారు. పిల్లలకు ప్రతిరోజు మెనూ ప్రకారం మంచి ఆహారాన్ని అందించాలన్నారు. చిన్నారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. పాఠశాల మరమ్మత్తుల విషయమై ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీనివాస్, డీఈఓ భోజన్న, జెడ్పి సిఈఓ శంకర్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, తహసిల్దార్ సరిత, ఎంపీడీవో రాధా రాథోడ్, గ్రామ సర్పంచ్ ముఖేష్, పంచాయతీకార్యదర్శి ప్రియాంక,ఇతరఅధికారులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# 14 వ తేదీన లలిత కళాసమితి ఆధ్వర్యంలో 50 వసంతాల వేడుకలు

## విజయవంతం చేయాలని ఆహ్వానం.






మెటుపల్లి అమృత్ తెలంగాణ మార్చి 11:పట్టణంలోని హెడ్ పోస్టాఫీస్ దగ్గర చావిడి చౌరస్తాలో ఈ నెల 14-03-2026 శనివారం రోజున లలిత కళా సమితి మెటుపల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 50 వసంతాల ముగింపు వేడుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ కార్యక్రమ పోస్టర్ ,కరపత్రాన్ని విడుదల చేశామని లలిత కళా సమితి అధ్యక్షులు గోదూరు మురళి, వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టెల గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా రంగస్థల కళాకారుల సమాఖ్య కన్వీనర్, మాజీ ఎంపీపీ. కోటగిరి వెంకటస్వామి మాట్లాడుతూ రోజు రోజుకు మరుగున పడిపోతూ ఆదరణ కోల్పోతున్న మన పల్లె ప్రజల జీవన గమనంలో విడదీయరాని అనుబంధాన్ని పెనవేసుకున్న మన జీవన శైలిని తెలియజేసి శాస్త్రీయ, సాంస్కృతిక, జానపద మువ్వల సవ్వడులను, మనిషి గుండె పొరలను తట్టిలేలేపే మహిళా డప్పు దరువులను, కోలాటాలను, ఒగ్గుడోలు, అడవిబిడ్డల గుస్సాడి నృత్యాలను, గౌడశెట్టి, చిందు యక్షగానాలను, చిరుతల, వీధి నాటకాలు, హరికథ, బుర్రకథలను ఒకే రోజు ఒకే వేదికపై ప్రదర్శింపజేసి నిర్వహించే విభిన్న కళారూపాల కళాజాతరను వీక్షించి కళాకారులను ఆశీర్వదించి ఆనందాన్ని పొందగలరని కాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లలిత కళా సమితి అధ్యక్షులు గోదూరు మురళి, వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టెల గంగాధర్, ప్రధాన కార్యదర్శి కోటగిరి చైతన్య, స్రవంతి నృత్య కళానికేతన్ అధ్యక్షులు అందె మారుతి బాపూజీ, నంబి రాజేందర్ శర్మ, సభ్యులు బండి రవి, మర్రి భాస్కర్, తుమ్మనపల్లి రాజు, శేఖర్, నవీన్, గంగాధర్, కవులు కళాకారులు, కళాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ ఆపి రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం.

## పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్.





జగిత్యాల అమృత్ తెలంగాణ మార్చి 11: పట్టణ గొల్లపల్లి రోడ్ లో గల సత్య హరిచంద్ర స్మశాన వాటిక లో రోటరీ ఆపి రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థల ద్వారా ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమం,పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని మొక్కలు నాటిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.మూడు దశాబ్దాలుగా ఆపి రూటరీ రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం.హైదరాబాద్ మహాప్రస్థానం తరహాలో అత్యున్నత సదుపాయాలు కల్పనకు కృషి పుట్టిన వారు గిట్టక తప్పదు చనిపోయిన తర్వాత వారి ఆత్మ ప్రశాంత వాతావరణంలో ఉండే విధంగా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది పట్టణ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కూడా ఉండాలి.ఆపి రోటరీ రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో స్మశాన వాటిక అభివృద్ధి పనులు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,

మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ లు అరవ లక్ష్మీ పద్మ సింగరావు రాగుల ప్రదీప్, పిట్ట ధర్మరాజు బొలుసాని శ్రీనివాస్, రోటరీ క్లబ్ అధ్యక్షులు చారి, రెడ్ క్రాస్ సభ్యులు మంచాల కృష్ణ,సిరిసిల్ల శ్రీనివాస్,టివి సూర్యం, బోడ్ల,జగదీష్,వేణుగోపాల్,నాయకులు సుధాకర్ రావు,స్వచ్ఛంద సంస్థ సభ్యులు కౌన్సిలర్లు నాయకులు మున్సిపల్ సిబ్బంది,ఎన్సిసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బోథ్ నియోజకవర్గ కిడ్నీ బాధితుల కొరకు రూ. 50 లక్షలతో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు

## బోథ్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్





రోగులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ రోగులను పలకరించి – ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొనిబోథ్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా మంజూరు అయిన డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కొరకు రూమ్ లను పరిశీలించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పలకరించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా

ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... నియోజకవర్గంలోని కిడ్నీ బాధితులకు సౌకర్యార్థం బోథ్ లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో గల రోగులతో మాట్లాడి నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రూ. 50 లక్షలతో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని కిడ్నీ బాధితులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. త్వరలోనే జంజ భవనం కూడా అందుబాటులోకి వస్తుందని ఎవరు కూడా పట్టణాలకు వెళ్లే పరిస్థితి రాదని తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు పెన్నులు పంపిణీ



మల్లాపూర్ అమృత్ తెలంగాణ మార్చి 11, మల్లాపూర్ మండలం వివి రావుపేట గ్రామ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు బిజెవైయం జిల్లా ఉపాధ్యక్షుడు బైన ప్రశాంత్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్ లు,పెన్నులు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్య తరగతి విద్యార్థుల చదువుకోసం యువత ఇలాంటి సేవాకార్యక్రమాలు చేయడం ద్వారా విద్యా వ్యవస్థ మెరుగుపడుతుందని యువత మరింత ప్రభావితం కావాలని కోరారు .ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొన్నారు

# మల్లాపూర్ మండల కేంద్రంలో SBI బ్యాంక్ సేవలు



మల్లాపూర్ అమృత్ తెలంగాణ మార్చి 11, మల్లాపూర్ మండల కేంద్రంలో SBI బ్యాంక్ క్రొత్త బ్రాంచ్ ప్రారంభించారు .చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు SBI ఖాతాలు ఉన్నవారు ,కొత్త ఖాతాలు తీసుకునే వారు మల్లాపూర్ బ్రాంచ్ లో సేవలు వినియోగించుకోవాలని ఆ బ్యాంక్ జిల్లా ఇన్చార్జి సాహు పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి గ్రామ పంచాయితీ పాలకవర్గంతో పాటు ,పార్టీల నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మార్చి 15న హమాలి మహాగర్జనను జయప్రదం చేయండి




రాజన్న సిరిసిల్ల అమృత్ తెలంగాణ : శ్రీ రాష్ట్రంలో 10 లక్షల మందికి పైగా హమాలీ కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని మార్చి 15 నా హమాలీ మహాగర్జన హనుమ కొండలో ఏర్పాటు చేయడం జరిగిందని హమాలీ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర హమాలీ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి అన్నాడి వెంకట్ రెడ్డి అన్నారు సిరిసిల్లలోని ఆయన మాట్లాడుతూగత ప్రభుత్వం హమాలీ కార్మిక సంక్షేమాన్ని పట్టించుకోలేదని పనికి తగిన వేతనం అమలు కాలేదని ప్రస్తుత ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందనే ఆత్మవిశ్వాసంతో హమాలీ కార్మికులు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. మన యూనియన్ నిర్మాణాన్ని బలోపేతం చేసుకోవడానికి మన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీ హమాలి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయడానికి మార్చి15 న నిర్వహించబోయే హమాలీ మహా గర్జన ను హనుమకొండ, వరంగల్ పట్టణంలో నిర్వహించబోయే సభను హమాలి కార్మికులు హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నాం. సమావేశంలోహమాలీ కార్మిక సంఘం పెద్దపెల్లి జిల్లా బాధ్యులు జంగా సంపత్ యాదవ్, కామ భూమయ్య, కొమ్ము మధుకర్ ,ఎడ్ల విశాన్ , నగునూరి భాను,కులిపురం రమేష్ , గడ్డి దేవయ్య , హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# గుండంపల్లిలో ప్రజాపాలన ప్రగతిప్రణాళిక కార్యక్రమం.



మల్లాపూర్ అమృత్ తెలంగాణ మార్చి 11, మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామంలో మంగళవారం ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జరిగింది మండల పరిషత్ అభివృద్ధి అధికారి తండా జగదీష్,గ్రామ సర్పంచ్ డప్పుల పద్మనర్సయ్య, పంచాయితీ కార్యదర్శి నారాయణరెడ్డి, ఏఎంసి చైర్మన్ అంతడుపుల పుష్పలత,ఉపసర్పంచ్ జగ్గుల గంగాధర్ లు నిర్వహించిన ఈకార్యక్రమంలోమహిళా సంఘాల భవనాల పరిశీలనతో పాటు మురికి కాలువల పూడికతీత, ఇంకుడుగుంతల నిర్మాణాలు, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, వంటి మౌలిక సదుపాయాల కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి

## ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడమే ప్రజా పాలన యొక్క అసలు ఉద్దేశం -- బోథ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



భూమి పూజ చేస్తున్న ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ తలమడుగు న్యూస్ తలమడుగు మండలంలోని దేవాపూర్, పల్లి (కే) గ్రామంలో రైతులు తమ పొలాలకు సులభంగా వెళ్లేందుకు రూ.48 లక్షల వ్యయంతో నిర్మించనున్న కల్వర్టు పనులను దేవాపూర్ సర్పంచ్ సంతోష్ , పల్లి (కే) సర్పంచ్ అశోక్ మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి తో కలిసి భూమిపూజ చేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు రైతులు తమ పొలాలకు వెళ్లే దారిలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ కల్వర్టు నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడమే ప్రజా పాలన యొక్క అసలు ఉద్దేశమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీపీ కళ్యాణం రాజేశ్వర్,పల్లి (బి) సర్పంచ్ సంజీవ్, మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్,విఠల్, జి తిరుపతి, వెంకన్న, సిల్లర్, లచ్చన్న, నర్సింలు, ఉప సర్పంచ్ లు శ్రీరాం, లింగారెడ్డి, గంగాధర్, గంగారెడ్డి, గోవింద్,విలాస్,ప్రతాప్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



చిన్నకోడూరు :అమృత్ తెలంగాణ: మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరి పాలన దినోత్సవం నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆనంద , ఉపాధ్యాయులు బైతి భాస్కర్, శివరాణి, శ్రీచరణ, కవిత , కవిత, రాధిక, అజంత లు ఉన్నారు.

## జనగణన పకడ్బందీగా పూర్తి చేయాలి



రాజన్న సిరిసిల్ల :అమృత్ తెలంగాణ: జనగణన -- 2027 ను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జనగణన 2027 పై సెన్సెస్ ఫర్ వెల్ఫేర్ పేరిట ఈ నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో చార్జ్ ఆఫీసర్లు, అదనపు చార్జీ ఆఫీసర్లుకు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. కలెక్టర్ హాజరై మాట్లాడారు. సెన్సెస్ చట్టం 1948 రాజ్యాంగ ప్రకారం ప్రభుత్వం జన గణన చేపడుతుందని తెలిపారు. చార్జ్ ఆఫీసర్లుగా మున్సిపాలిటీలో కమిషనర్లు, మండలాల్లో తహసీల్దార్లు, అదనపు చార్జ్ ఆఫీసర్లుగా ఎంపీడీవోలు, మున్సిపాలిటీల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు ఉంటారని వెల్లడించారు. ఎన్యూమరేషన్ బ్లాక్ లో దాదాపు 700 నుంచి 800 మంది ప్రజలు ఉంటారని తెలిపారు.

ఎన్యూమరేటర్, సూపర్ వైజర్లుగా ఉపాధ్యాయులను నియమించాలని సూచించారు. ఐదుగురు ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్ ఉంటారని తెలిపారు. ప్రతి మండలానికి ఒక టెక్నికల్ సహాయకులు ఉంటారని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో డిజిటల్ విధానంలో జరిగే మొదటి జనగణనని వెల్లడించారు. మొట్ట మొదటి స్వీయ జనగణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) అని వివరించారు. ఈ విధానంలో ప్రజలే తమ వివరాలు పోర్టల్ ద్వారా నమోదు చేసుకునే సదుపాయం ఉందని తెలిపారు.

జిల్లా ప్రధాన గణన అధికారిగా కలెక్టర్, జిల్లా అదనపు గణన అధికారిగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా గణన అధికారిగా శ్రీనివాసాచారి ఉంటారని తెలిపారు. మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 09 వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027 లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని తెలిపారు. రాజ్యాంగం ప్రకారం జనగణన అనేది చాలా కీలకమైన అంశమని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను రూపకల్పనకు, వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు జనగణన చాలా ఉపయోగపడుతుందని తెలిపారు.

ఆరోగ్య, అక్షరాస్యత, జనాభా, లింగ నిష్పత్తి, వలసలు, ఉపాధి నివాస స్థితి తదితర అంశాల వివరాలు జనగణనతో ప్రభుత్వం వద్ద ఉంటాయని వెల్లడించారు. దీంతో ప్రతి ప్రభుత్వ పనికి సంబంధించి ఈ వివరాలు కీలకమని స్పష్టం చేశారు. జనగణనలో పాల్గొని అధికారులు బాధ్యతాయుతంగా తమ కేటాయించిన విధులను నిర్వర్తించాలని, వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయించాలని ఆదేశించారు. రోజువారి ప్లాన్ సిద్ధం చేసి అమలు చేయాలని ఆదేశించారు. డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్ నుంచి స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్స్ శ్రేయ, సుమిత్ర హాజరై శిక్షణ ఇచ్చారు. శిక్షణలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల కార్యచర ప్రణాళిక పై మున్సిపల్ చైర్మన్ లు సర్పంచులు వార్డు కౌన్సిలర్ లకు అవగాహన కార్యక్రమం.




జగిత్యాల అమృత్ తెలంగాణ మార్చి 11: పట్టణ సుమంగళి గార్డెన్స్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99రోజుల కార్యచర ప్రణాళిక పై



మున్సిపల్ చైర్మన్ లు సర్పంచులు వార్డు కౌన్సిలర్ లు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,కోరుట్ల ఎమ్మెల్యే డా సంజయ్ ,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ,అదనపు కలెక్టర్ రాజా గౌడ్ , జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చెస్ ద్వారా విద్యార్థుల్లో ఆలోచన శక్తి ,ఏకాగ్రత పెరుగుదల జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్







జగిత్యాల అమృత్ తెలంగాణ మార్చి 11: గ్రేటర్ అట్లంట తెలంగాణ సొసైటీ ,చెస్ నెట్వర్క్ వారి ఆద్వర్యం లో జగిత్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓల్డ్ హైస్కూల్ లో ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు చెస్ బోర్డు లు పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ చెస్ ద్వారా విద్యార్థుల్లో ఆలోచన శక్తి ,ఏకాగ్రత పెరుగుతుంది అన్నారు,నేటి యుగం లో విద్యార్థులు సోషల్ మీడియా,మొబైల్ కు బానిస అవుతున్నారు అని చెస్ ,క్రీడలు ఆడడం వల్ల చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉంటారు,నేటి ప్రపంచంలో మీడియా ను సోషల్ మీడియా డామినేషన్ చేసే స్థితికి వచ్చింది అని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన,మౌలిక సదుపాయాలు కల్పన కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.చదువు తో పాటు క్రీడలు ముఖ్యం.. ఉపాధ్యాయులు,తల్లి దండ్రులు విద్యార్థులను క్రీడల పట్ల ప్రోత్సహించాలి అన్నారు.విద్యార్థులకు చెస్ బోర్డుల్లు పంపిణీ మంచి కార్యక్రమం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,కౌన్సిలర్ అరవ లక్ష్మీ ,ప్రిన్సిపాల్ చంద్ర కళ్యాణఖ అధ్యక్షులు ఆనంద్ రావు,అమర్నాథ్ రెడ్డి,చెస్ నెట్వర్క్ ఫౌండర్ సుధీర్,గ్రేటర్ అట్లంట తెలంగాణ సొసైటీ అధ్యక్షుడు గంద్ర వెంకటరమణ రావు,కో ఆర్డినేటర్ సురేష్,వేణు గోపాల్ రావు,కొలగాని సత్యం,మాజీ కో ఆప్షన్ సభ్యులుశ్రీనివాస్,రిటైర్డ్ ఏం ఈ ఓ నారాయణ,రహీమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ నుంచి ఆ విషయం నేర్చుకోవాల్సిందే!



హీరోయిన్లు ఎవరైనా సరే టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కు వెళ్తారు. కానీ నిధి అగర్వాల్ మాత్రం బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చి ఇక్కడే సెటిలైపోయింది. నిధి అగర్వాల్ మాత్రం బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చి ఇక్కడే సెటిలైపోయింది. మున్నా మైఖెల్ సినిమాతో హిందీ సినీ పరిశ్రమకు పరిచయమైన నిధికి ఆ సినిమా తర్వాత తెలుగులో అవకాశాలొచ్చాయి. దీంతో అమ్మడు టాలీవుడ్ లోనే సినిమాలు చేసుకుంటూ ఇక్కడే ఉండిపోయింది. తాను ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా వచ్చానని, సినిమాల్లోకి రావడమే తనకు సక్సెస్ తో సమానమని చెప్తున్న నిధి, తాను నమ్మిన కథలను మాత్రమే సెలెక్ట్ చేసుకుని, వాటిపైన మాత్రమే ఫోకస్ చేస్తానని అంటోంది. వరుసగా కమర్షియల్ సినిమాలు చేయడానికి తానేమీ హీరోని కాదని, ఒకవేళ అలా చేసినా అన్నీ ఒకే తరహా సినిమాలు చేస్తున్నానని విమర్శిస్తారని, అందుకే గొప్ప కథలను ఎంచుకుని మరీ చేస్తున్నట్టు నిధి పేర్కొంది అయితే కెరీర్ స్టార్టింగ్ నుంచి యంగ్ హీరోలతోనే సినిమాలు చేసుకుంటూ వచ్చిన నిధి ఒక్క స్టార్ హీరోతో కూడా కలిసి నటించింది లేదనుకుంటున్న టైమ్ లో అమ్మడికి ఒకేసారి పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న హరిహర వీరమల్లుతో పాటూ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ది రాజా సాబ్ సినిమాలో అవకాశాలొచ్చాయి. ఒకేసారి ఇద్దరు స్టార్ హీరోల సరసన ఛాన్స్ రావడంతో నిధి కెరీర్ టర్న్ అయిపోతుం దనుకున్నారంతా. కానీ ఆ సినిమాలు ఇప్పటివరకు రిలీజైంది లేదు. ఏదో కారణాలతో సినిమాలు వాయిదాల మీద వాయిదాలు పడుతుండటంతో చేసేదేమీ లేక నిధి ఆ సినిమాల రిలీజుల కోసం వెయిట్ చేస్తుంది. ఇదిలా ఉంటే ఆ ఇద్దరు హీరోలతో కలిసి నటించిన వర్క్ ఎక్స్‌పీరియెన్స్ ను నిధి తాజాగా ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకుంది. లైలా స్థానం ఎంతంటే? వీరమల్లు కోసం తాను ప్రత్యేకంగా గుర్రపు స్వారీ, కథక్ నేర్చుకున్నానని, పవన్ తో కలిసి నటించే అవకాశం రావడమే తన అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పిన ఆమె, ఆయన సెట్స్ లో ఉన్నప్పుడు ఎంతో ఏకాగ్రతతో ఉంటారని, యాక్షన్ అని చెప్పగానే చుట్టుపక్కల ఏం జరుగుతుందో కూడా పట్టించుకోకుండా తన పాత్రలోకి వెళ్తారని, ఆయన్ను చూసి ఆ క్వాలిటీని అలవాటు చేసుకోవాలనుకుంటున్నట్టు చెప్పింది నిధి.

## సెకండ్ ఇన్నింగ్స్ కి రెడీ అంటున్న ముద్దుగుమ్మ..!




బెంగళూరు భామ ప్రణీత నటించిన తక్కువ సినిమాలతోనే తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది. స్టార్ హీరోయిన్ క్రేజ్ తెచ్చుకోకపోయినా సరే ప్రణీత అంటే ఇష్టపడే ప్రేక్షకులు కూడా ఉన్నారని చెప్పొచ్చు. కన్నడంలో పోకిరి రీమేక్ సినిమాతో తెరంగేట్రం చేసిన ప్రణీత తెలుగులో కూడా సినిమాలు చేసింది. యువ హీరోలు తనీష్ రామ్ సినిమాల్లో నటించిన ప్రణీత సుభాష్ పవన్ కళ్యాణ్ అత్తారింటికి దారేది సినిమాలో కూడా నటించి మెప్పించింది. ఓ పక్క సినిమాలు చేస్తూనే సడెన్ గా అమ్మడు పెళ్లి చేసుకుని షాక్ ఇచ్చింది. బిజినెస్ మెన్ నితిన్ రాజ్ తో ప్రణీత పెళ్లి అందరిని సర్ ప్రైజ్ చేసింది. ప్రణీతకి అప్పుడే పెళ్లి చేసుకోవాలనే ఆలోచన లేకపోయినా నితిన్ రాజ్ పెళ్లి ప్రపోజల్ తెచ్చే సరికి ఆమె కాదనలేకపోయిందట. ఈ జూన్ లో ఒక బేబీకి కూడా జన్మనిచ్చింది ప్రణీత. ఆఫ్టర్ మ్యారేజ్ సినిమాలకు దూరంగా ఉంటూ వచ్చిన ప్రణీత కరోనా లాక్ డౌన్ టైం లో తన సోషల్ యాక్టివిటీస్ తో ప్రేక్షకులను అలరించింది. తనవంతు సాయంగా కొవిడ్ లాక్ డౌన్ టైం లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసింది ప్రణీత. ఇక ఇప్పుడు ప్రణీత మళ్లీ సినిమాలు చేసేందుకు రెడీ అంటుంది. సెకండ్ ఇన్నింగ్స్ గురించి మాట్లాడుతూ ఒక మదర్ గా నా కర్తవ్యాన్ని పూర్తి చేశాను.. ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాను అంటూ చెప్పింది. పాపని పుట్టగానే నీ కర్తవ్యం పూర్తయిందా అంటూ ప్రణీత మీద నెటిజెన్లు కామెంట్ చేస్తున్నారు. అయితే భర్త ఎంత బిజినెస్ మెన్ అయినా కూడా తనకంటూ ఒక జాబ్ రోల్ ఉండాలని మళ్లీ తనకు ఇంత క్రేజ్ తెచ్చిన సినిమాల పైనే ఫోకస్ చేయాలని చూస్తుంది ప్రణీత. అందుకే తన ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో షేర్ చేస్తూ అలరిస్తుంది. ఈమధ్యనే మళ్లీ తన హాట్ ఫోటో షూట్స్ తో ఫాలోవర్స్ ని ఎట్రాక్ట్ చేస్తుంది ప్రణీత.

## ఎన్టీఆరా.. మజాకా.. జపాన్ భాషలో రఫ్ఫాడించాడు..!

మెగా పవర్ స్టార్ రాంచరణ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ కాంబినేషన్లో తెరకెక్కిన మూవీ 'ఆర్ఆర్ఆర్ (రౌద్రం రణం రుధిరం). మెగా నందమూరి అభిమానులతోపాటు యావత్ ఇండియన్ ప్రేక్షకులను 'ఆర్ఆర్ఆర్' మూవీ ఓ రేంజులో ఆకట్టుకుంది. విడుదలకు ముందు నుంచి ఈ సినిమాపై భారీ అంచనాలను పెంచిన రాజమౌళి అందుకు తగ్గట్టుగానే 'ఆర్ఆర్ఆర్'ను తెరకెక్కించింది.'అల్లూరి'గా రాంచరణ్ కొమురంభీంగా రాంచరణ్ సీతగా అలియాభట్ బ్రిటిష్ ప్రిన్సెస్ గా ఓలివియాలు నటించారు. బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ వెటరన్ బ్యూటీ శ్రియ శరణ్ సముద్రఖని తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను నెలకొల్పి నిర్మాతలకు కాసులవర్షం కురిపించింది. తాజాగా ఈ మూవీని జపాన్ భాషలోనూ విడుదల చేస్తున్నారు. ఈక్రమంలోనే 'ఆర్ఆర్ఆర్' బృందం జపాన్ రాజధాని టోక్యోలో పర్యటిస్తోంది. ఉదయం నుంచే రాంచరణ్ ఉపాసన ఎన్టీఆర్ ప్రణతి రాజమౌళి రమ తదితరులు 'ఆర్ఆర్ఆర్' ప్రమోషన్స్ ను ఓ రేంజులో చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు వీడియోలు నెట్టింట్లో వైరల్ గా మారాయి. కొద్దిసేపటి క్రితమే 'ఆర్ఆర్ఆర్' బృందం టోక్యో వీధుల్లో 'దోస్తీ' పాటకు సందడి చేస్తూ రోడ్డును దాటారు. ఈ వీడియోను ఎన్టీఆర్ రాంచరణ్ పోస్టు చేయగా వైరల్ అయింది. అయితే తాజాగా ఎన్టీఆర్ అభిమానులు మరో వీడియోను నెట్టింట్లో వైరల్ చేస్తున్నారు. ఈ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా టోక్యోలో 'ఆర్ఆర్ఆర్' టీం మీడియా ప్రెస్ మీట్ నిర్వహించింది. అయితే ఎన్టీఆర్ ఎవరూ ఊహించని విధంగా జపాన్ భాషలో మాట్లాడి అక్కడి వారిని ఆకట్టుకున్నాడు. జపాన్ భాషలో అభిమానులను పలుకరించడంతోపాటు వారిని ఉత్తేజపరిచాడు. సుమారు 70 సెకన్ల నిడివితో ఉన్న ఈ వీడియో ఎన్టీఆర్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.






అవనీత్ కౌర్ హాట్ ఇన్ శారీ

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com